**SET - I** **IX-01T(A)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - I

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

తరగతి : 9 మార్కులు : 40

## పార్ట్ - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)**

1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి. 4

<u>మార్కులు కేటాయింపు</u>

| | | |
|---|---|---|
| అన్వయ క్రమంనకు | - | 1/2 మా. |
| పదాలు - అర్థాలు | - | 3 మా. |
| అక్షరదోషాలు లేకుండా రాస్తే | - | 1/2 మా. |
| మొత్తం | | 4 మార్కులు |

కోరికతో ధనాఢ్యుఁడని కుత్సితు నల్పుని దుష్ట చిత్తునిన్
జేరినవార లీప్సితముఁ జెంది సుఖింపరు హానిఁ గాంతు రా
చారు ఫణాగ్రభాగ విలసన్మణి రాజము గల్గి వెల్గినన్
గ్రూర భుజంగమున్ గవయఁ గూడునె శ్రీకర రాజశేఖరా !

<u>ప్రతిపదార్థం</u> :-

| | | |
|---|---|---|
| శ్రీకర | = | శుభకరమైనటువంటి |
| రాజశేఖరా ! | = | చంద్రుని తలపై ధరించిన వాడా ! |
| దుష్టచిత్తునిన్ | = | దుష్ట స్వభావం కలవానిని |
| కుత్సితుని | = | నీచుని |
| అల్పుని | = | అధముడైన వానిని |
| ధన + ఆఢ్యుడు + అని | = | ధనవంతుడని |
| కోరికతో | = | కోరి |
| చేరినవారలు | = | ధనవంతుని చెంతకు చేరిన |
| ఈప్సితము చెంది | = | కోరికలు నెరవేరి |
| సుఖింపరు | = | సుఖపడరు |
| హానిన్ + కాంతురు | = | కీడును పొందుదురు |

| | | |
|---|---|---|
| ఆ చారు | = | అలా మనోహరమైన |
| ఫణ + అగ్ర | = | పాము పడగ మీద |
| విలసత్ | = | ఒప్పుచున్న |
| మణిరాజమున్ | = | విలువైన మణిని |
| కల్గి | = | కలిగి |
| వెల్గినన్ | = | ప్రకాశించుచున్నను |
| క్రూర | = | భయంకరమైన |
| భుజంగమున్ | = | పామును |
| కవయ | = | కలిసి |
| కూడునె | = | ఉండవచ్చునా ? (ఉండకూడదు) |

**(లేదా)**

ఇట్టి మహాను భావులకు హింస యొనర్చి దురంత దోషముల్
గట్టి కొనంగఁ జాల, మఱి కల్గవె మాంసము లొండుచోట, నీ
పుట్టువునందు నన్నును పుట్టఁగఁ జేసినయట్టి దైవ మీ
పట్టునఁ బూరి మే పెడినె ! ప్రాణము లింతనె పోవుచున్నవే !

<u>**ప్రతిపదార్థం**</u> :-

| | | |
|---|---|---|
| ఇట్టి మహానుభావులకున్ | = | ఇంతటి గొప్ప వారికి |
| హింస + ఒనర్చి | = | హింసించి |
| దురంత | = | అంతులేని |
| దోషముల్ | = | పాపాలను |
| కట్టికొనంగన్ + చాలన్ | = | మూటకట్టుకోలేను |
| ఒండుచోటన్ | = | మరొకచోట |
| మాంసములు | = | మాంసములు |
| కల్గవు + ఎ | = | లభించవా ! |
| ఈ పుట్టువు నందు | = | ఈ జన్మలో |
| నన్నున్ | = | నన్ను |
| మును | = | ముందుగా |
| పుట్టుగన్ + చేసిన + అట్టి | = | పుట్టించినట్టి |
| దైవము | = | ఆ భగవంతుడు |
| ఈ పట్టుగన్ | = | ఈ సమయంలో |

| | | |
|---|---|---|
| పూరిని | = | గడ్డిని |
| మే పెడిని + ఎ | = | తినిపిస్తాడా ! |
| ప్రాణములు | = | నా ప్రాణాలు (పులి) |
| ఇంతనె | = | నీ మాంసం తిననంత మాత్రమే |
| పోవుచున్నవు + ఏ | = | పోతాయా ? (పోవు) |

**2. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని వ్రాయండి.** **4**

<u>మార్కుల కేటాయింపు</u>

పాదభంగం చెడకుండా పూరిస్తే - 2 మా॥
(4 పాదాలు × 1/2 మా॥ = 2 మా.)
భావం సరిగ్గా రాస్తే - 2 మా॥
(అక్షరదోషాలు లేకుండా రాస్తే)

**మొత్తం 4 మార్కులు**

<u>పద్యం</u> :-

కావున శాంతిఁ బొందుట యు కర్జము, దా నదియట్టులుండె, శ్రీ
గావలెనంచుఁ, బోరితము గామియుఁ గోరెద, మెల్ల సొమ్ములుం
బోవుట యుం గులక్షయము పుట్టుటయున్ వెలిగాఁగ నొండుమై
నే విధినైనఁ జక్కఁబడు టెంతయు నొప్పుఁజుమీ జనార్దనా !

<u>భావం</u> :-

వైరం వల్ల ప్రయోజనం శూన్యం. కలత లేక నిమ్మళంగా ఉండడమే తగినది. కృష్ణా ! నేను యుద్ధం జరగకుండా ఉండాలనీ సంపద కావాలనీ కోరుకుంటున్నాను. యుద్ధం వల్ల ధననష్టం, వంశ నాశనం జరుగుతాయి. ఈ రెండు నష్టాలూ కలగకుండా ఆలోచించడం సముచితం కదా !

**(లేదా)**

<u>పద్యం</u> :-

కుల శైలంబులు పాదు పెల్లగిలి దిక్కూలంబునం గూలినం
జలధుల్మేరల నాక్రమించి సముదంచద్భంగి నుప్పొంగినన్
జలజాత ప్రియ శీతభానులు యథా సంచారముల్దప్పినం
దలకం డుబ్బడు చొప్పుదప్పడు భవద్భక్తుండు సర్వేశ్వరా !

<u>భావం</u> :-

సర్వేశ్వరా ! కుల పర్వతాలన్నీ చెల్లా చెదురైనా, సముద్రాలు హద్దులను దాటి ఉప్పొంగినా, సూర్య చంద్రులు గతి తప్పినా నీ భక్తుడు చలించడు. అణు మాత్రం గర్వపడడు. నీతి మార్గాన్ని తప్పడు.

**ఈ క్రింది పరిచిత గద్య భాగాన్ని చదవండి. ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.** **4 x 1 = 4**

3 జ) ఒక అమ్మాయి అకస్మాత్తుగా సైకిల్ దిగి తోసుకుంటూ నడుస్తున్నది.

4 జ) రోడ్డుమీద ఉన్న ఒక కాగితం ముక్కను తీసి దగ్గరలో ఉన్న చెత్తకుండీలో వేసింది.

5 జ) రోడ్డును శుభ్రంగా ఉంచాలన్న భావం.

6 జ) పేరా ఆధారంగా తయారు చేసిన అర్థవంతమైన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వవలెను.

**వ్యక్తీకరణ - సృజనాత్మకత :- (18 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **4 x 2 = 8**

**<u>మార్కులు కేటాయింపు</u>**

| | | | |
|---|---|---|---|
| సమాధానంలోని విషయానికి | - | 1 మార్కు. | |
| వాక్య నిర్మాణ క్రమానికి | - | 1/2 మార్కు. | 2 మార్కులు. |
| అక్షరదోషాలు లేకుండా రాస్తే | - | 1/2 మార్కు. | |

**7. 'నారాయణా' అనే మకుటంతో శతకం వ్రాసిన కవి గురించి మీకు తెలిసిన విషయాలు వ్రాయండి.**

జ. 'నారాయణా' మకుటంలో శతకం రాసిన కవి. కవి పేరు - బమ్మెర పోతన. 15వ శతాబ్దానికి చెందిన కవి. ఈయనకు సహజ పండితుడు అనే బిరుదు కలదు. ఈయన వీరభద్ర విజయం, భోగినీ దండకం, నారాయణ శతకం, మహాభాగవతంను రచించారు.

**8. 'ప్రేరణ' పాఠం ప్రక్రియను వివరించండి.**

జ. ఆత్మకథ ప్రక్రియ ఒక వ్యక్తి తన జీవిత విశేషాల్ని తానే గ్రంథస్తం చేసుకుంటే అది ఆత్మకథ. ఆత్మకథనే స్వీయరచన అని కూడా అంటారు. ఇందులో సమకాలీన విశేషాలు ప్రతిబింబిస్తాయి. రచయిత అనుభవాలే కాక ఆ కాలం నాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుస్తాయి. ఇతరులకు ప్రేరణ కలిగిస్తుంది. ఇది ఉత్తమ పురుష కథనంలో ఉంటుంది.

**9. చూడటం అనే కళద్వారా ఏ ఏ అంశాలను పరిశీలించవచ్చు.**

జ. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు, విస్మయపరిచే రంగులు, పక్షులు, మురికి, మాలిన్యం, పేదల హీనస్థితి, మనుషులు మాట్లాడే తీరు, నడిచేతీరు, మర్యాద మన్ననలు, వారి స్వభావం పరిశీలించవచ్చు. అలాగే ఏదైనా విషయాన్ని చూసినప్పుడుగాని, విన్నప్పుడుగాని పరిశీలించవచ్చు. (విద్యార్థి ఈ విషయాలే కాకుండా ప్రశ్నకు అనుకూలంగా అదనపు సమాచారంతో సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చు.)

**10. జంఘాలశాస్త్రిగారిలో నీకు నచ్చిన రెండు అంశాలు వ్రాయండి.**

జ. జంఘాల శాస్త్రిగారిలో నాకు నచ్చిన రెండు అంశాలు.

1) జంఘాల శాస్త్రి తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేయడం.

2) స్వభాషపై మక్కువ కల్గి ఉండడం.

3) ఆవేశపూరితంగా, మనోహరంగా, ఆసక్తికరంగా, సరసంగా మాట్లాడగల నేర్పు, నైపుణ్యం కల్గి ఉండటం.

4) ఉత్తరాలు కూడా తెలుగులోనే రాయాలని చెప్పడం.

5) ఎవరి భాషపై వారికి మక్కువ, పట్టు ఉండాలని చెప్పడం.

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాలలో సమాధానం వ్రాయండి. 2 x 5 = 10**

**వ్యాసరూప సమాధాన ప్రశ్నకు మార్కులు కేటాయింపు**

| | | |
|---|---|---|
| విషయానికి తగిన భావం సారం రాస్తే | - | 3 మార్కులు. |
| వాక్య నిర్మాణ క్రమంనకు, మంచి పదజాలం ఉపయోగించినందుకు | - | 1 మార్కు. |
| అక్షరదోషాలు లేకుండా రాస్తే | - | 1 మార్కు. |
| **మొత్తం** | | **5 మార్కులు** |

**11. 'ఆడిన మాట' పాఠం ద్వారా మీరు గ్రహించిన మంచి విషయాలను వివరించండి.**

జ. తోటి వారితో స్నేహంగా ఉండాలి. ప్రక్క పిల్లలతో దెబ్బలాడవద్దు. అబద్ధములు ఆడవద్దు. మంచివారితో స్నేహం చేయాలి. సమయపాలన పాటించడం. భయపడకుండా ఉండటం. ఆడిన మాట తప్పకపోవడం. ఇతరులకు సహాయం చేయడం. దయ,కరుణ కలిగి ఉండాలి. ఎవరు ఎన్ని చెప్పినా వినేవారికి కొంచెం తెలివి ఉండాలి. (విద్యార్థి ఈ విషయాలే కాకుండా ప్రశ్నకు అనుకూలంగా అదనపు సమాచారంతో సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చు.)

**(లేదా)**

**సత్వరజస్తమో గుణాలను ప్రతిబింబించిన శివతాండవాన్ని విశ్లేషించండి.**

జ. నిర్మలమైన వెన్నెల కురుస్తున్నట్లుగా, అందమైన జాజిపూలు కుప్పపోసినట్లుగా, తెల్లని విభూతి పొరలు కట్టినట్లు, ముత్యాలహారాన్ని కూర్చినట్లుగా, అనన్య సామాన్యమైన అమృతాన్ని పంచినట్లుగా, పచ్చకర్పూరాన్ని అన్నివైపులా చల్లినట్లుగా, మనసులోని ఆనందం కన్నుల్లోనించి జారుతున్నట్లుగా, శివుడు తన చురుకైన నీలపు కళ్ళతో ఆడిపాడుతున్నాడు, ఈ శివుని నాట్యంలో ఉపమానాలన్నీ తెలుపు రంగులో ప్రతిబింబించడం సత్వగుణానికి ప్రతీకలుగా చెప్పవచ్చు.

మేఘాలన్నీ ఒక్కసారి అలుముకున్నట్లుగా, నీలమణులు పేర్చినట్లుగా, నల్లకలువలు దిక్కులు అంతా విచ్చుకున్నట్లుగా, తుమ్మెదలు ముసురుకొని శోభిస్తున్నట్లుగా, తనలోని అజ్ఞానం కళ్ళల్లోంచి జారుతున్నట్లుగా శివుడు ఆడిపాడుతున్నాడు. దీనిలోని వర్ణనాంశాలు నీలవర్ణ వర్ణితాలుగా తీసుకొని తమోగుణానికి ప్రతీకలుగా కవి వర్ణించాడు.

శివుని నాట్యం తామర పూలలా విప్పారి, శుభప్రద రూపంతో శాస్త్రీయ సంపదతో నిండివుంది. శివుని నాట్యం తుమ్మెదలు ముసిరిన తామరలా, కొత్తరత్నాలు, చక్కని నవ్వులతో కనుకొలకుల సోకులతో ఎర్రని చిగురులా సాక్షాత్కరిస్తుంది. ఇందులో వర్ణితాంశాలన్నీ అరుణవర్ణ ప్రపూర్ణం. వీటిని రజోగుణానికి ప్రతీకలుగా చెప్పవచ్చు.

**12. 'ప్రబోధం' పాఠం ద్వారా కనుపర్తి వరలక్ష్మమ్మగారు స్త్రీలను గురించి లేఖలో ఏమి చెప్పారో వివరించండి.**

జ. కనుపర్తి వరలక్ష్మమ్మ స్త్రీల గురించి చెప్పిన విషయాలు.

బాలికలకు విధిగా విద్య నేర్పాలని, స్త్రీలకు ఎన్నిక హక్కులు కల్పించాలని, బాల్య వివాహాలు అనర్థకమని, వాటిని రూపుమాపాలని, స్త్రీలు నాయకులురాలిగా నిలబడాలని, నియమింపబడాలని, స్త్రీలు విద్యావంతులు కావాలని, స్త్రీ నవశక్తి చేత లక్ష్మియు, సరస్వతియు కావచ్చునని, అందరి యెడల జాలి, దయ కలిగి ఉండాలని, అస్పృశ్యతను దరికి రానివ్వకుండా, ఇరుగు పొరుగు వారి యందు ప్రేమానురాగాలు ఉండాలని,దేశభక్తి కలిగి ఉండాలని, సర్వ మానవుల యెడల కరుణ కలిగి ఉండాలని అదే స్త్రీకి నిజమైన సౌందర్యమని చెప్పడం జరిగింది. తనువే పుణ్యక్షేత్రంగా చేసుకొని జాతి, మత భేదములులేని విశ్వమానవ భ్రాతృత్వమును అలవాటుచేసుకోవాలని కోరారు.

**(లేదా)**

**విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అవసరం. ఎందుకో వివరించండి.**

జ. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ అవసరం ఎందుకంటే

- శరీరం, మనసు సున్నితంగా ఉండాలంటే జీవితంలో క్రమశిక్షణ అవసరం.
- క్రమశిక్షణ అంటే ఒక పద్ధతిని అనుసరించడం.
- మన జీవితంలో క్రమశిక్షణ మన లక్ష్యానికి సాధనం వంటిది.
- మన జీవితంలో తల్లిదండ్రులు, గురువులు ఆయా అంశాల ద్వారా ఇలా ప్రవర్తించాలి. ఇలా ప్రవర్తించకూడదు అని చెప్పే అమూల్యమైన విషయాలను పాటించడమే క్రమశిక్షణ.
- సహజమైన క్రమశిక్షణ సున్నితత్వంతో కలిసి ఉంటుంది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ నిత్య చైతన్యవంతులవటానికి క్రమశిక్షణ ముఖ్యం.

- చంచలమైన మనస్సులోని భావాలను క్రమశిక్షణ అదుపులో పెడుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.
- క్రమశిక్షణ వల్లనే ప్రపంచంలోని విజేతలకు గుర్తింపు, హోదా, విలువ, గౌరవం మొదలగునవి వచ్చాయి.

## పార్ట్ - బి

**III భాషాంశాలు** **(20× ½= 10 మార్కులు)**

13. వజ్రాయుధం (సి)
14. కొడుకు (ఎ)
15. ఫణి, భుజంగం (బి)
16. పెళ్ళి (సి)
17. శివుడు (డి)
18. వ్యాఘ్రము (డి)
19. గ్రాసం (బి)
20. లక్ష్మీ, సంపద (ఎ)
21. లచ్చి (డి)
22. ఉపాధ్యాయుడు (సి)
23. తేనె + ఈగ (ఎ)
24. పడ్వాది సంధి (బి)
25. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం (బి)
26. నీలమైన అంబరము కలది (బి)
27. 10 (బి)
28. రగణం (డి)
29. మత్తేభం (బి)
30. ఉపమాలంకారం (ఎ)
31. రూపకాలాంకారం (బి)
32. చక్కని చుక్క మా అక్క నక్కి నక్కి చూసింది (బి)